

ప్రాపర్టీ షోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎనమల్ల నరేశ్, ప్రముఖ గైనకాలజిస్ట్ విజయలక్ష్మి, నమస్తే తెలంగాణ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావు

# ప్రాపర్టీ షో అదుర్స్

- తొలిరోజు గ్రాండ్ సక్సెస్
- 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో ప్రదర్శన
- కరీంనగర్ రాజరాజేశ్వర కల్యాణ మండపంలో నిర్వహణ
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ
- ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్ల ధరలు, రుణాల గురించి ఆరా
- నేడు కూడా కార్యక్రమం

**ప్రాపర్టీ షో అదిరిపోయింది. కరీం'నగరం'లో 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో రాజరాజేశ్వర కల్యాణ మండపం వేదికగా రెండ్రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రదర్శన, తొలి రోజు గ్రాండ్ సక్సెస్ అయింది. కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎనమల్ల నరేశ్, ప్రముఖ గైనకాలజిస్ట్ విజయలక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించగా, జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉదయం 10 గంటలకు షో మొదలుకాగా, నగరంతోపాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్టాల్స్‌ను పరిశీలించారు. నిర్మాణ రంగానికి సంబంధించి వివిధ సంస్థల ఉత్పత్తులు, వాటి వ్యయాలు, వివరాలను తెలుసుకున్నారు. ఇల్లు, ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునేవారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వెంచర్లలోని ప్లాట్ల ధరలు, బ్యాంకు రుణాల గురించి ఆరాతీశారు. కాగా ఆదివారం కూడా కొనసాగనుండగా, సందర్శకుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నది.**

కరీంనగర్ కార్పొరేషన్/ కమాన్‌చౌరస్తా, మార్చి 8 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో గల శ్రీ రాజ రాజేశ్వర కల్యాణ మండపంలో 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో మొదటి రోజు గ్రాండ్ సక్సెస్ అయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, జిల్లాకు చెందిన వివిధ రియల్ సంస్థలు, బిల్డర్స్‌తోపాటు నిర్మాణ రంగానికి సంబంధించిన సోలార్ సంస్థలు, సిమెంట్, వుడ్‌కు సంబంధించిన సంస్థలు, నిర్మాణాలకు రుణాలు అందించే బ్యాంకులు, వివిధ ఫైనాన్స్ సంస్థలు పాల్గొనగా, కాగా, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ఎనమల్ల నరేశ్, ప్రముఖ గైనకాలజిస్ట్ విజయలక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి ఆయా సంస్థల ఉత్పత్తులు, అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, ఉదయం 10 గంటలకు ప్రారంభమైన షోకు నగరంతోపాటు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఆయా సంస్థల నుంచి వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ రంగానికి సంబంధించి వివిధ సంస్థలు అందిస్తున్న ఉత్పత్తులు, వాటి ధరల గురించి తెలుసుకున్నారు. ఇల్లు కొనాలనుకునే వారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆయా సంస్థలు అందిస్తున్న అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వెంచర్లలో ప్లాట్ల ధరలపై ఆరా తీశారు. అలాగే, నిర్మాణ రంగానికి అనుబంధంగా ఉన్న ఇతర సంస్థల స్టాల్స్ నుంచి ఆయా పనులకు అయ్యే వ్యయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం పూట పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలిరాగా, వచ్చినవారందరికీ ప్రత్యేకంగా లక్కీ డ్రా ద్వారా గిఫ్ట్‌లను అందించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ షో ఆదివారం కూడా కొనసాగనున్నది. కాగా, మొదటి రోజు షోకు మంచి స్పందన వచ్చిందని, రెండో రోజు కూడా ఉదయం 10 గంటల నుంచి కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో ఇలాంటి ప్రాపర్టీ షో నిర్వహించడం నిజంగా చాలా సంతోషకరమైన విషయమని, ఇండ్లు, అపార్టుమెంట్లు, ప్లాట్లు, గృహ రుణాల గురించి ఒకే చోట తెలుసుకునే అవకాశం ఏర్పడిందని సందర్శకులు చెబుతున్నారు. ఇలాంటి వేదికలు అప్పుడప్పుడు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావు, కరీంనగర్, ఆదిలాబాద్ ఎడిషన్ ఇన్‌చార్జిలు ఐ సుభాష్, వీ సంపత్, యాడ్స్ మేనేజర్ రేణ మల్లయ్య, జిల్లా స్టాఫర్ దొంత వెంకటస్వామి, అసిస్టెంట్ చీఫ్ ఫొటోగ్రాఫర్ అవురునేని బాలకిషన్‌రావు, టీ న్యూస్ స్టాఫర్ వేణుగోపాల్‌రావు, అడ్వర్‌టైజింగ్ సిబ్బంది శ్రీధర్, కనకయ్య, రాజు, నరేశ్, వేణు, నమస్తే తెలంగాణ సిబ్బంది పాల్గొన్నారు.



**తక్కువ ధరకే డీటీసీపీ అప్రూవల్ ప్లాట్లు**

సుచిత్ర డెవలపర్స్ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన డీటీసీపీ లేఅవుట్లను రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పరంగా రెరా సహా అన్ని అనుమతులు తీసుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇల్లు కట్టుకునేందుకు అనువైనవిధంగా సకలసౌకర్యాలతో అందుబాటు ధరలకే ప్లాట్లు అందజేస్తున్నాం. మా లే అవుట్‌లో ఆహ్లాదకరమైన పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, విద్యుత్ సదుపాయం, మంచినీటి సదుపాయం కల్పించాం. ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తున్నది. అయితే నమస్తే తెలంగాణ ప్రాపర్టీ షో ద్వారా నగర వాసులకూ పల్లె వాతావరణంలో నిర్మాణాల కోసం అందుబాటులో ఉంచాం. **- సిరిపురం ప్రసాద్, సుచిత్ర డెవలపర్స్ (గోపాల్‌రావుపేట)**



హాజరైన వివిధ సంస్థల బాధ్యులు, నమస్తే తెలంగాణ సిబ్బంది



సందర్శకులకు వివరిస్తున్న నిర్మాణ సంస్థ బాధ్యులు

## నాణ్యమైన సోలార్ సేవలు



కేకే ఎంటర్‌ప్రైజెస్ ద్వారా జిల్లా వాసులకు నాణ్యమైన సోలార్ సేవలు అందిస్తున్నాం. 30 ఏండ్ల వారంటీతో పాటు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలు మా సేవల్లో ఉన్నాయి. వీటి గురించి సందర్శకులకు తెలియజేశాం. అలాగే మా సంస్థ ద్వారా సోలార్ స్ట్రీట్ లైట్లు, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ ఫెన్సింగ్, హైబ్రీడ్ ఇన్వర్టర్లు, సోలార్ బ్యాటరీస్ అందిస్తున్నాం. అందరికీ అందుబాటులో ఉండే ధరలతో పాటు, నాణ్యమైన సర్వీస్ మా ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**- అంజిప్రసాద్, డైరెక్టర్, కేకే ఎంటర్‌ప్రైజెస్**

## అందుబాటులో అన్ని రకాల ప్రాపర్టీలు



మా సుగుణ డెవలపర్స్ ద్వారా కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంచిర్యాల హైవేకు అతి దగ్గరలో అధునాతన సౌకర్యాలతో అపార్ట్‌మెంట్లు అందుబాటులో ఉంచాం. ఇందులో క్లబ్ హౌస్, జిమ్, పవర్ బ్యాకప్ సిస్టం, రెయిన్ వాటర్ స్టోరేజ్ ఇలా అనేక రకాల సౌకర్యాలు ఉన్నాయి. విద్యాసంస్థలు, బస్, రైల్వే, హాస్పిటల్స్‌కు అతి చేరువలో ఉండడంతో మా ప్రాజెక్టు గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపారు. నమస్తే తెలంగాణ నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామనే భావన కలిగింది. **- అరుణ్ సోనీ, ఎండీ, సుగుణ డెవలపర్స్**

## ఒకేచోట స్థిరాస్తుల పూర్తి సమాచారం

- ఇలాంటి షోల ఏర్పాటు అభినందనీయం
- కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్

కొనుగోలుదారులు స్థిరాస్తి, నిర్మాణ రంగానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకే వేదికపై తెలుసుకునేలా షోను ఏర్పాటు చేయడం అభినందనీయమని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఓ వ్యక్తి ఇల్లు, ఆస్తి కొనుగోలు చేయాలని ఆలోచన చేసినప్పుడు అనేక రకాల అనుమానాలు, సందేహాలు వస్తాయని, వాటి నివృత్తి కోసం అనేకచోట్ల తిరిగీ తిరిగీ ఇబ్బందులు పడుతారన్నారు. కానీ, ఇలాంటి వేదికలకు వస్తే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. అలాగే, నిర్మాణ రంగాల్లో నూతనంగా వస్తున్న మార్పుల గురించి తెలుసుకోవచ్చునని చెప్పారు. గ్రీన్ ఎనర్జీకి సంబంధించి పూర్తి సమాచారం సైతం ఇక్కడ అందిస్తున్నారని, ఇలాంటి వేదికలకు వచ్చి ప్రజలు తమ సందేహాలను తీర్చుకోవచ్చునని సూచించారు.



## ప్రాపర్టీ షో బాగుంది

నగరంలో ఇండ్లకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేలా అన్ని సంస్థలకు భాగస్వాములను చేస్తూ ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో బాగుంది. నూతనంగా వస్తున్న ఆధునిక సౌకర్యాల కోసం మెట్రో నగరాలకు పోకుండా ఇక్కడే వాటికి సంబంధించిన పూర్తి సమాచారం అందించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ ప్రాపర్టీ షో చాలా గొప్పగా ఉంది.

**- విజయలక్ష్మి, ప్రముఖ వైద్యురాలు**

## గణనీయంగా నగరాభివృద్ధి

నగరం రోజు రోజుకూ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి వేదికలను చూసినప్పుడు అది తెలుస్తుంది. కరీంనగర్‌లో ఇన్ని సౌకర్యాలను కల్పించేలా బిల్డర్స్ నిర్మాణాలు చేస్తున్నారని ఇక్కడి వచ్చిన తర్వాతే అర్థమైంది. ప్రపంచంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా మన దేశంలో మాత్రం ఎలాంటి సమస్యలు రావు. ఎందుకంటే భారతీయులు తమ డబ్బులను ఒకే చోట పెట్టుబడి పెట్టరు. వివిధ రంగాల్లో పెట్టడం వల్ల ఆర్థిక సమస్యలు తక్కువగానే వస్తాయి. అలాగే, సోలార్ వినియోగం విషయంలో అవగాహన కల్పించాలి. అన్ని సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు తీసుకోవడం అభినందనీయం.

**- ఎనమల్ల నరేశ్, ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు**





సందర్శకులకు వివరిస్తున్న స్టాల్స్ సిబ్బంది

## మన్నికైన మహా సిమెంట్



ప్రాపర్టీ షోకు వచ్చిన నిర్మాణ సంస్థలతో పాటు గృహ నిర్మాణం కోసం వచ్చిన సందర్శకులకు మా మహా సిమెంట్ అందిస్తున్న సేవలు వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా గృహ నిర్మాణ రగంలోని మా బ్రాండ్‌కు మంచి గుర్తింపు ఉంది. ఇక్కడకి వచ్చిన సందర్శకులు మాకు మద్దతు తెలిపారు. మేం అందిస్తున్న మహా మొబైల్ కాంక్రీట్ ల్యాబ్ సేవలు అందరినీ ఆకట్టుకున్నాయి. దీని ద్వారా మార్కెట్‌లో మంచి అవకాశాలు వస్తాయి.

**- శ్రీపతి నాగార్జున్, మార్కెటింగ్ సీనియర్ మేనేజర్, మహాసిమెంట్**

## అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణాలు



రాయి చందని సింధ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోనే మొట్ట మొదటి అత్యాధునిక ప్రమాణాలతో ప్రజలకు అనుకూలమైన అపార్ట్‌మెంట్లు, విల్లాలు నిర్మించి ఇస్తున్నాం. శాతవాహన యూనివర్సిటీ, స్కూళ్లు, కాలేజీలకు, అత్యంత సమీపంలో మల్కాపూర్‌లో 6.5 ఎకరాలలో 73 విల్లాస్, ఇందులో జీ ప్లస్ వన్ 63, జీ ప్లస్–2లో 10 నిర్మాణాలు జరుగుతున్నాయి. కస్టమర్లకు స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, జిమ్, పార్టీ హాల్, లైబ్రరీ తదితర వసతులతో నిర్మించి ఇస్తున్నాం. అలాగే, కరీంనగర్ నగునూర్ ప్రతిమ హాస్పిటల్ ఎదురుగా మూడెకరాలలో సిల్వర్ స్ప్రింగ్ విల్లాస్ పేరిట 41 విల్లాస్ నిర్మిస్తున్నాం. కస్టమర్లకు స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, జిమ్, పార్టీ హాల్, ఆట స్థలం, గార్డెన్ సౌకర్యాలు కల్పిస్తున్నాం.

**- రాజ్‌కుమార్, ఏఆర్ఎస్‌డీ డెవలపర్స్**

## సందర్శకుల నుంచి మంచి ఆదరణ



ఎడ్‌వెన్నా సెంచరీ ఈపీసీ నిర్మాణాలు నడిబొడ్డున వావిలాలపల్లిలో నిర్మిస్తున్నాం. ఇందులోని క్లబ్ హౌస్, విత్ ఫర్నీచర్, ప్రశాంత వాతావరణంలో ఫంక్షన్‌హాల్, జిమ్, యోగా హాల్, ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్‌రూమ్స్, మల్టీపర్పస్ హాల్, కారు పార్కింగ్, డ్రైవర్ రెస్ట్ రూమ్స్, విశాల మైన మినీ పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నాం. రోజురోజుకూ విస్తరిస్తున్న కరీంనగర్‌లో కొత్తగా ఏర్పాటవుతున్న వెంచర్లు, అపార్ట్‌మెంట్లు అన్నింటికీ దీటుగా ఎడ్‌వెన్నా నిర్మిస్తున్నాం. వీటికి సందర్శకుల నుంచి మంచి ఆదరణ ఉంది.

**- వెంకటపతి శర్మ, డైరెక్టర్, ఎడ్వన్నా సెంచూరీ అపార్ట్‌మెంట్**

## తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణాలు



కరీంనగర్‌తో పాటు హైదరాబాద్, వరంగల్ లాంటి ప్రాంతాల్లో తక్కువ ధరలో మన్నికైన నిర్మాణాలకు ఉస్మానీ కన్‌స్ట్రక్షన్స్‌కు మంచి గుర్తింపు ఉంది. మేం అందించే సేవలను ప్రాపర్టీ షోకు వచ్చే కస్టమర్లకు వివరించాం. అభివృద్ధి చెందుతున్న కరీంనగర్‌లో ఇక్కడి ప్రజలకు నచ్చేవిధంగా అన్ని రకాల ఇంటీరియర్ డిజైన్స్ కూడా మా సంస్థ ద్వారా అందిస్తున్నాం. అలాగే సకల సౌకర్యాలతో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి ప్లాట్లు కూడా అందుబాటులో ఉంచాం.

**- సాద్ ఉస్మాని, డైరెక్టర్, ఉస్మానీ కన్‌స్ట్రక్షన్స్**

## ఔత్సాహికులు ఉన్నారు..



నగరవాసులకు అనువైన స్థలాలలో మంచి ఉన్నతమైన అపార్ట్‌మెంట్లు నిర్మించి ఫ్లాట్లను అందజేస్తున్నాం. ఇందులో రాంచంద్రాపూర్ కాలనీ, సీతారాంపూర్, వావిలాలపల్లి, అపోలో రీచ్ హాస్పిటల్ వద్ద అందుబాటులో ఉన్నాయి. అలాగే గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలోనూ నిర్మాణాలు జరుగుతున్నాయి. విలాస వంతమైన కట్టడాలు తీసుకోవడానికి ఔత్సాహికులు ముందుకు వస్తున్నారు. ప్రాపర్టీషోలో చాలా మంది మా స్టాల్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మేమే ప్రజలకు వద్దకు వచ్చినట్లు అనిపించింది. **- స్వరాజ్ మేనేని, డైరెక్టర్, స్వరాజ్ బిల్డర్స్**

## ఉత్పత్తుల గురించి వివరిస్తున్నాం..



నగరవాసులకు కరెంటు కష్టాలు లేకుండా, గృహోపకరణాల కోసం అనువైన సోలార్ ఉత్పత్తుల గురించి వివరిస్తున్నాం. అందరికీ అందుబాటులో చాలా వరకు సోలార్ ఉత్పత్తులు మా వద్ద అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఇంటికీ అవసరమయ్యే పూర్తి స్థాయి సోలార్ సిస్టం, ప్రభుత్వ సబ్సిడీతో అందుబాటులో ఉంచాం. మా స్టాల్‌కు స్పందన వచ్చింది. మా సేవలపై సందర్శకులు ఆసక్తి చూపారు. సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**- మనోహర్, సూపర్‌వైజర్, టాటా సోలార్ పవర్**

## యూపీవీసీ రేకులు అందిస్తున్నాం



మా శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్, హార్డ్‌వేర్ స్టాల్‌కు మంచి స్పందన వచ్చింది. మేం రూఫింగ్ షీట్స్ ద్వారా యూపీవీసీ రేకులు వివిధ ఆకృత్తుల్లో అందిస్తున్నాం. ఫాంహౌస్‌లు, కారు పార్కింగ్‌లు, షెడ్లు నిర్మాణాలు చేపడుతున్నాం. ఇవి గతంలో ఉండే రేకుల్లా కాకుండా సౌండ్ ప్రూఫ్, ఫైర్ ప్రూఫ్, హీట్ ప్రూఫ్ ఉంటాయి. చాలా మన్నికగా ఉంటాయి. లీకేజ్ ప్రాబ్లం కూడా పోతుంది. అలాగే, సోలార్ వాటర్ హీటర్లు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్నాం. ఇవి 100 నుంచి 400 లీటర్ల వరకు అందుబాటులో ఉన్నాయి. దీని ద్వారా వారం రోజుల వరకూ నీరు వేడిగా ఉండే అవకాశం ఉంటుంది.

**- టీ సంపత్, శ్రీవెంకటేశ్వర్ ట్రేడర్స్, కరీంనగర్, నుస్తులాపూర్**

## మంచి వాతావరణంలో ఫ్లాట్లు



కరీంనగర్ మానేరు డ్యాం సమీపంలో, ఆహ్లాదకర వాతావరణంలో ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో జిల్లా వాసులకు అతితక్కువ ధరకు అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అందజేస్తున్నాం. ఇవి హైదరాబాద్, వేములవాడ హైవేకు అతిసమీపంలో ఉండడంతో చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. నమస్తే తెలంగాణ నిర్వహిస్తున్న ఈ ప్రాపర్టీ షో ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇంకా తక్కువ ధరలో అందజేస్తాం.

**- వెంకట రమణ, మేనేజర్, సాయి శ్రద్ధా ఇన్‌ఫ్రా**

## నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తున్నాం..



వేకా ఉత్పత్తులు కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల ఇలాంటి చాలా చోట్లకు విస్తరించాయి. మేం అందించే క్వాలిటీ బాగుండడంతో కస్టమర్లు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇప్పుడు మేం కొత్తగా ఇంటీరియర్ డెకరేషన్‌లో వేకా ప్రాజెక్టులు చేస్తున్నాం. అవి అందరి మన్ననలు పొందుతున్నాయి. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షో ద్వారా మేం ప్రజలకు మరింత చేరువయ్యాం. మా స్టాల్‌కు మంచి స్పందన వచ్చింది.

**- శ్రీధర్, మహేందర్, వేకా యూపీసీ స్మార్ట్ విండోస్ సొల్యూషన్స్**

## అన్ని రకాల కెమెరాలు ఉన్నాయి..



నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోలో మా సంస్థ ద్వారా అందిస్తున్న నాణ్యమైన సేవలను వివరించాం. మా వద్ద ఉన్న ఉన్నత శ్రేణి కెమెరాల పని తీరు, వాటిని అమర్చే విధానం, సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు, నూతన భవనాలలో ఏర్పాటు చేసుకునే కెమెరాలు పని తీరును సైతం ఇక్కడ ప్రదర్శించాం. వీటికి ఆదరణ చాలా బాగుంది. మా వద్ద రూ.1500 నుంచి మొదలుకుని రూ.40వేల విలువైన కెమెరాలు అందుబాటులో ఉన్నాయి.

**- శ్రీలత , వైషు విసన్ సెక్యూరిటీస్**

## అన్ని రకాల సౌకర్యాలతో ప్లాట్లు



జిల్లా కేంద్రానికి సమీపంలో భవిష్యత్తుకు ఉపయేగపడేలా పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాల సౌకర్యాలతో వేసిన వెంచర్లలో ప్లాట్లు ఇస్తున్నాం. వాటిని ప్రాపర్టీషోకు వచ్చే సందర్శకులకు వివరించాం. ఓపెన్ ప్లాట్లలో శ్రీగంధంతో పాటు అందరికీ ఉపయోగపడే మొక్కలు నాటి, అవి భవిష్యత్తుకు ఉపయోగపడేలా తయారు చేస్తున్నాం. వాటికి సందర్శకుల నుంచి ఆదరణ ఉంది. ఇలాంటి అవకాశం కల్పించిన నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**- రమాదేవి, శ్రీమహాలక్ష్మి ఇన్‌ఫ్రా డెవలపర్స్**

## తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నాం..



బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నాం. నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు చేరేలా ప్రాపర్టీషో నిర్వహించడం మంచి విషయం. ఇక్కడికి వస్తున్న వినియోగదారులు ప్రాపర్టీ కొనాలనుకున్నప్పుడు వారికి గృహ రుణాలు 8.15 వడ్డీకి, వాహన రుణాలు 9.06 నుంచి అందిస్తుండడంతో ఎక్కువ సంఖ్యలో ఆసక్తి చూపారు. అలాగే, లోన్లు, డిపాజిట్లకు సంబంధించి పలు అనుమానాలు వారికి నివృత్తి చేశాం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామనే భావన వచ్చింది.

**- గురునాథ్, అసిస్టెంట్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా**

## గార్డెన్ విల్లాస్‌కు మంచి డిమాండ్



కరీంనగర్ నగరంలో అందరికీ అందుబాటులో ఉండేలా వైష్ణవి గార్డెన్ విల్లాస్ నిర్మిస్తున్నాం. నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నాయి. ఇందులో 406 చదరపు గజాల నుంచి 580 చదరపు గజాల వరకు స్థలాలను కేటాయిస్తూ చదరపు గజానికి రూ.6వేల నుంచి రూ.7,335 దాకా అమ్మకాలు చేస్తున్నాం. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రాపర్టీ షో ద్వారా మా విల్లాస్ గురించి పెద్ద సంఖ్యలో నగరవాసులు తెలుసుకున్నారు. చాలా మంది ఆసక్తి చూపారు.

**- విశాలాక్షి, సేల్స్ మేనేజర్, వైష్ణవి గార్డెన్ విల్లాస్, కరీంనగర్**